


వ్యవస్థాపక దినోత్సవ వేడుకలో ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

# కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

## ● హైదరాబాద్ మెట్రోరైల్వే ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

బర్కత్‌పుర, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కామర్స్ విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ మెట్రోరైల్వే మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. కామర్స్ చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. శనివారం కాచిగూడ బద్రుకా కళాశాల 75 వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ సృష్టికర్తలని వారు తయారు చేసిన విద్యార్థులు దేశ అంతర్జాతీయ స్థాయిలో రాణించ గలుగుతున్నారని ఆయన అన్నారు. బద్రుకా కళాశాల కార్యదర్శి కిషన్ బద్రుక మాట్లాడుతూ కళాశాల వజ్రోత్సవ వేడుకలకు చేయకోవడం సంతోషకరమన్నారు.